Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 130 | W ednesday 23.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 130 | బుధవారం 23. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

జగన్ చూసి రమ్మంటే ఇతడు...

## కాల్చి వచ్చేవాడు

: పీఎస్సార్ అరెస్ట్ పై రఘురామకృష్ణరాజు స్పందన

ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులు అరెస్ట్

పీఏస్సార్ చాలా అనైతిక పనులకు పాల్పడ్డారన్న రఘురామ

తనపై దాడి కేసులోనూ పీఎస్సార్ కీలక పాత్ర : రఘురామ



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సంచలనం సృష్టించిన ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులును ఏపీ పోలీసులు నేడు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఆయనను విజయ వాడకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అరెస్టుపై అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్పందించారు. మంగళవారం ఉదయం టీవీలో ఈ వార్త చూసి సంతోషించానని ఆయన అన్నారు. గత జగన్

మిగతా 2 లో

# చంద్రబాబు ఢిల్లీలో...

# బిజీబిజీగా..

కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ - పోలవరం నిధులు, బనకచర్ల అనుమతులపై చర్చ

ఏపీ ప్రాజెక్టులకు కేంద్ర సాయం కోరినబాబు -జలశక్తి మంత్రికి పోలవరం, బనకచర్లపై సీఎం వినతి

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : విదేశీ పర్యటనను ముగించుకున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో కాసేపటి క్రితం సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక నీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్ర సహకారం అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, అప్పలనాయుడు, హరీష్ బాలయోగి, సానా సతీష్ తదితరులు ఉన్నారు.సమావేశంలో ప్రధానంగా పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన నిధుల విడుదల, పనుల పురోగతిపై చర్చించినట్లు సమాచారం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు తొలి దశను పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నామని, ఇందుకు కేంద్ర

మిగతా 2 లో



# పార్లమెంటే సుప్రీం

: ఉప రాష్ట్రపతి

బిల్లుల ఆమోద విషయంలో రాష్ట్రపతికి కూడా గడువు విధించాలన్న సుప్రీంకోర్టు

వక్ఫ్ బోర్డు బిల్లుపై కూడా కీలక వ్యాఖ్యలు

రాజ్యాంగపరమైన విషయాల్లో ప్రజాప్రతినిధులదే అంతిమ నిర్ణయమన్న ఉప రాష్ట్రపతి



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై పరోక్షంగా భారత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మరోమారు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటే సర్వోన్నతమైనదని, సుప్రీంకోర్టు కన్నా ఉన్నతమైనదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉదయం ఢిల్లీ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాజ్యాంగపరమైన విషయాల్లో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులదే అంతిమ నిర్ణయమని ధన్‌ఖర్ పేర్కొన్నారు. రాజ్యాంగంలో పార్లమెంటును మించిన వ్యవస్థ మరొకటి ఉందని ఎక్కడా

మిగతా 2 లో

కూటమి ప్రభుత్వం...

## డైవర్షన్ పాలిటిక్స్

పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్‌పై రోజా ఫైర్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్‌పై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది పూర్తిగా కూటమి ప్రభుత్వ డైవర్షన్ పాలిటిక్స్ అని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి అరెస్టులకు పాల్పడుతున్నారని ఆమె మండిపడ్డారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు.పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టును 'డర్టీ డైవర్షన్ పాలిటిక్స్'గా అభివర్ణించిన రోజా, ప్రభుత్వం ప్రజల దృష్టిని

మిగతా 2 లో

మద్యం కుంభకోణం దొంగలను బయటకు రప్పించేందుకు...

# సహకరిస్తా..

లిక్కర్ స్కామ్‌లో నా పాత్ర విజిల్ బ్లోయర్‌లాంటిది: విజయసాయిరెడ్డి

ఏపీ లిక్కర్ స్కామ్‌పై విజయసాయిరెడ్డి ఆసక్తికర ట్వీట్

ఏ రూపాయీ తాను ముట్టలేదని వెల్లడి

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం సిట్ ద్వారా విచారణ జరిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి పలువురిని సిట్ ప్రశ్నించింది కూడా. అలాగే మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సాక్షిగా సిట్ అధికారులకు తన వాంగ్మూలం ఇ...

మిగతా 2 లో



కక్ష సాధింపు రాజకీయాలు, అవినీతి...

# పెరిగిపోయాయి

ఏపీని దోచుకుంటున్నారు... ప్రభుత్వ పెద్దల జేబులు నిండుతున్నాయి: జగన్

వైసీపీ పీఏసీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై జగన్ తీవ్ర విమర్శలు

విశాఖ భూములు, అమరావతి పనులపై ప్రభుత్వ నిర్ణయాలను తప్పుబట్టిన మాజీ సీఎం

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కక్ష సాధింపు రాజకీయాలు పెరిగిపోయాయని, వ్యవస్థలను దిగజార్చుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలలో పారదర్శకత లోపించిందని

మిగతా 2 లో





చంద్రబాబు చేతిలోకి...

# విజయసాయి వెళ్లారు

తమ పార్టీ నుంచి వెళ్లిపోయి తమపైనే విమర్శలు చేస్తున్నారంటూ విజయసాయిపై అంబటి ఫైర్

పీఎస్ఆర్ ఆంజనేయులు, కసిరెడ్డిల అరెస్టులు కక్ష సాధింపేనని విమర్శ

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అరెస్టుల పర్వానికి తెరలేపిందని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. తమ పార్టీ...యి

మిగతా 2 లో

వైసీపీ హయాంలో హింస...

# పరాకాష్ఠకు చేరింది


ఏపీలో జరుగుతున్న అరెస్టులపై హెూం మంత్రి అనిత ఏం చెప్పారంటే..!

అరెస్టులు పారదర్శకంగానే జరుగుతున్నాయన్న అనిత

విచారణకు అందరూ సహకరించాలని హితవు

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్, ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్‌పై రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో కొందరు అధికారులు అప్పటి రాజకీయ నాయకులను, ముఖ్యమంత్రిని మెప్పించడం కోసం

మిగతా 2 లో



# సంపాదకీయం

## రిచ్ రిచ్చర్... పూర్... పూరర్...

నిత్యావసరాల ధరలు నింగిని తాకుతుండడంతో సామాన్య ప్రజల జీవన పరిస్థితులు తారుమారవుతున్నాయి.దేశాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య ఆర్థిక అసమానత. జనాభాలోని ఒక్క శాతం మంది వద్ద ఐదింట ఒకవంతు జాతి ఆదాయం పోగుపడి ఉంటోందని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. జనాభాలో సగం మంది దేశ ఆదాయంలో 13 శాతాన్ని మాత్రమే పొందుతున్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో దీనిని నిర్మూలించడానికి ప్రగల్భాలు తప్ప చేసిందేమీ లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశ ఆర్థిక పరిస్థితి భేషుగా ఉందని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పైన పటారం లోన లొటారం. ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువగా సామాన్య ప్రజలు సతమతమవుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగాలు దొరుకుతున్నాయి. కానీ ఆదాయమే అనుకున్నంత స్థాయిలో ఉండడం లేదు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఇంకా అధ్వాన్నం. పట్టణ ప్రజలు తమ ఆదాయాలు స్తబ్దుగా ఉన్నాయని, ఖర్చులు మాత్రం పెరిగిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది మార్చి నెలలో 19 ప్రధాన నగరాల్లో నిర్వహించిన సర్వేలో కొన్ని వాస్తవాలు బయటపడ్డాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది మార్చి నాటికి సరకుల ధరలు బాగా పెరిగాయని పట్టణ వాసుల్లో 90 శాతం మంది చెప్పారు.దీంతో సామాన్యుల జేబులకు చిల్లులుపడుతున్నాయి. దేశంలో వేతనాల అంతరం పెరుగుతోంది. అధికార రంగాలు జీతాల పెంపుదలతో రాణిస్తుండగా, సామాన్య కార్మికుడి జీతాలుమాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్నచందంగా ఉంటోంది. గత దశాబ్దకాలంలో సాధారణ జీతాలు పొందే కార్మికులు కానీ, స్వయం ఉపాధి పొందే వ్యక్తులు కానీ సగటు వాస్తవ ఆదాయాలు స్తబ్దుగా లేదా తగ్గుదలలో ఉండడం గమనార్హం. తక్కువ ఆదాయంతో జీవనం సాగిస్తున్న సాధారణ కార్మికులు తమ ఆదాయంలో కంటితుడుపు పెరుగుదలను మాత్రమే చూశారు.ఇది పాలకులకు, పాలింపబడేవారికి మధ్య పెరుగుతున్న అగాధాన్ని స్పష్టంగా గుర్తు చేస్తోంది. ఇది నాణ్యమైన ఉపాధి కోసం ఆరాటం, పోరాటం సాగించే పరిస్థితికి ఆందోళనకరమైన సంకేతం. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ సభ్యుల జీతాలు, భత్యాలు ఇప్పుడు 2018 ఏప్రిల్ తరువాత మొదటిసారిగా సవరణకు నోచుకోవడం చర్చనీయాంశం అవుతోంది. ఎంపిలకు ఇదివరకు రూ. 1 లక్ష ఇస్తుండగా, ఇప్పుడు నెలకు రూ. 1.24 లక్షలు ఇస్తారు. అలాగే వారి రోజువారీ భత్యం రూ. 2000 నుండి రూ. 2500కు పెరిగింది. మాజీ ఎంపిలకు పెన్షన్ రూ.25,000 నుంచి రూ.31,000 కు పెరిగింది. ఐదేళ్లు దాటి సేవ చేసినందుకు సంవత్సరానికి అదనంగా రూ. 2500 లభిస్తాయి. ఆదాయం పన్ను చట్టం ప్రకారం వ్యయ ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా ఈ పెంపు జరిగినట్టు పార్లమెంట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వివరించింది. ఇక రెగ్యులర్ జీత కార్మికుల పరిస్థితిని పరిశీలిస్తే సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు ఏటా 1.2 శాతం వంతున తగ్గాయని ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024 వెల్లడించింది.2012లో రూ. 12,100 వరకు ఉండగా, 2019 నాటికి రూ. 11,155 వరకు తగ్గింది. అలాగే 2022 నాటికి 0.7 శాతం వరకు తగ్గి, రూ. 10,925కు చేరుకుంది. ఇక స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తుల సగటు వాస్తవ ఆదాయాలు ఏటా 0.8 శాతం తగ్గాయి. 2019లో రూ. 7017 వరకు ఉండగా, 2022 లో రూ.6843 వరకు తగ్గడం గమనార్హం. క్యాజువల్ కార్మికుల సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు పరిశీలించగా, వార్షికంగా 2.4 శాతం పెరిగింది. 2012లో రూ. 3701 నుండి 2019లో రూ. 4364కి పెరిగింది. మళ్లీ వార్షికంగా 2.6 శాతం పెరిగి, 2022లో రూ. 4712కు చేరింది. కార్మికుల వాస్తవ ఆదాయాలు లేదా వేతనాల్లో నిరంతరం పెరుగుదల ఉంటే ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతంగా, మెరుగైన నాణ్యతగల ఉపాధి సృష్టికి సూచికగా పేర్కొనవచ్చు. కానీ దేశంలో సాధారణ కార్మికులకు వాస్తవ వేతనాల్లో స్వల్పపెరుగుదల మాత్రమే ఉంటోంది. సాధారణ జీతం పొందే కార్మికులు, స్వయం ఉపాధి పొందే వారి వాస్తవ ఆదాయాలు పెరగకపోగా, తగ్గుతున్నాయని నివేదిక వెల్లడించింది. 2000 2022 మధ్య ఉపాధి కల్పన నాణ్యత పేలవంగా ఉందని సూచిస్తున్నట్టు నివేదిక పేర్కొంది. రూ. 5000 వరకు నెలవారీ వేతనాలు కలిగిన రెగ్యులర్ కార్మికుల నిష్పత్తి పదేళ్ల కాలంలో 7.7% పాయింట్లు తగ్గిందని 2012 లో 34.6 శాతం ఉండగా, 2022 లో 26.9 శాతానికి తగ్గిందని నివేదిక వివరించింది.దీనివల్ల కుటుంబ ఖర్చులు భరించలేని విధంగా పెరిగాయని వెల్లడించారు. ఉద్యోగాల సంగతి ఎలా ఉన్నా అవసరాలు తీర్చుకోడానికి అనేక ఇబ్బందులు పడవలసివస్తోందని తమ పరిస్థితిని వివరించారు. దేశ ప్రజల్లో 20 కోట్ల మంది దారిద్ర్యరేఖ దిగువన కునారిల్లుతున్నారు. 23 కోట్ల మంది రోజుకి రూ. 375 కంటే తక్కువ ఆదాయంతో జీవితాలు భారంగా గడుపుతున్నారు. మరోవైపు కుబేరులు మరీ కుబేరులవుతున్నారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ మరోసారి సంపన్నుల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. ఫోర్బ్ సంస్థ విడుదలచేసిన సంపన్నుల జాబితా 2025లో ముందు వరుసలో ఉన్నారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆయన అగ్రస్థానం దక్కించుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రపంచ కుబేరుడు మస్క్‌కు టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఉన్నాయి. ప్రస్తుతం యుఎస్ 902 మంది సంపన్నులతో బిలియనీర్ హబ్‌గా కొనసాగుతోంది.చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా, భారత్‌లో 205 మంది ఉన్నారు. ప్రముఖ భారత వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. ఆసియాలో అత్యంత సంపన్న భారతీయుడిగా కొనసాగుతున్నారు. మరో భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఆసియాలో అత్యంత ధనవంతుడైన నాలుగో వ్యక్తి, దేశంలో అత్యంత ధనవంతుడైన రెండో వ్యక్తిగా నిలిచారు. చైనాకు చెందిన జాంగ్ యిమింగ్ 65.5 బిలియన్ డాలర్లతో ఈ జాబితాలోని బిలియనీర్లలో 23వ స్థానం దక్కించుకోగా, అదే దేశానికి చెందిన జాంగ్ షాన్షాన్ 57.7 బిలియన్ డాలర్లతో 26 వ స్థానంలో ఉన్నారు. ఫోర్బ్ బిలియనీర్ల జాబితా ప్రకారం ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఇందులో చేరారు.

# కక్ష సాధింపు రాజకీయాలు, అవినీతి...

జగన్ విమర్శించారు. విశాఖపట్నంలో సుమారు రూ. 3 వేల కోట్ల విలువైన భూమిని ఎలాంటి గుర్తింపు లేని సంస్థకు కేవలం ఒక్క రూపాయికే కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా, లులూ గ్రూపునకు రూ.2,000 కోట్ల విలువైన భూమిని అప్పగించారని మండిపడ్డారు. రాజధాని అమరావతిలో నిర్మాణ పనుల అంచనాలను భారీగా పెంచి, ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని అన్నారు. గతంలో రూ. 36 వేల కోట్లుగా ఉన్న పనుల అంచనాలను, సిమెంట్, స్టీల్ ధరలు పెరిగాయనే సాకుతో ఇప్పుడు రూ. 77 వేల కోట్లకు పెంచారని జగన్ ఆరోపించారు. జ్యుడీషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ వంటి పారదర్శక విధానాలను తొలగించి, మొబిలైజేషన్ అడ్వాన్సులను తిరిగి తీసుకురావడం ద్వారా దోపిడీకి ఆస్కారం కల్పిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని, తమ ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులను లక్ష్యంగా చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టును ఆయన ఖండించారు. ఇది కక్ష సాధింపు రాజకీయాలకు పరాకాష్ఠ అని అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డిని, పెద్దిరెడ్డి కుటుంబాన్ని కూడా లక్ష్యంగా చేసుకుని, లేనిపోని ఆరోపణలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కీలక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి అరెస్టులు, ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన మద్యం విధానం విప్లవాత్మకమైనదని అన్నారు.గత ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీని పూర్తిగా పక్కనపెట్టారని, రూ. 3500 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాల కింద గత ఏడాది రూ. 3,900 కోట్లు బకాయి పెట్టారని, ఈ ఏడాది కూడా చెల్లింపులు జరగడం లేదని తెలిపారు. పెన్షన్ల సంఖ్యను తగ్గించారని, కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు.తాము గతంలో సంక్షేమ పథకాలకు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడానికి బటన్ నొక్కామని, ఇప్పుడెందుకు అలా చేయడం లేదని జగన్ ప్రశ్నించారు. బటన్ నొక్కితే డబ్బులు నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళతాయని, మధ్యలో దోచుకోవడానికి ఏమీ ఉండదనే ఉద్దేశంతోనే చంద్రబాబు బటన్ నొక్కడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆదాయం తగ్గిపోతుండగా, ప్రభుత్వ పెద్దల జేబులు నిండుతున్నాయని ఆరోపించారు.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పీఏసీ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని జగన్ పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై, ప్రభుత్వ వైఫల్యాలను, అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వైసీపీకి మీడియా బలం తక్కువగా ఉన్నందున... సోషల్ మీడియాను, ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌ను ఒక ఆయుధంగా వాడుకోవాలనే విషయంపై కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో కాంగ్రెస్‌ను వీడినప్పుడు కూడా ఇలాంటి దుష్ప్రచారాలు ఎదుర్కొన్నామని, అయినా ప్రజలు ఆశీర్వదించారని గుర్తుచేశారు. ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరని, ప్రజల అంతిమ తీర్పును ఎవరూ మార్చలేరని ధీమా వ్యక్తం చేశారు. కష్టకాలంలోనే నాయకులు ఎదుగుతారని, ప్రజల పక్షాన రాజీలేని పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు జగన్ దిశానిర్దేశం చేశారు.

## వైసీపీ హయాంలో హింస...



నిబంధనలకు విరుద్ధంగా పనిచేసి ఇప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె వ్యాఖ్యానించారు. కాదంబరి జెత్వానీ అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జరిగిన విచారణలో లభించిన ఆధారాలతోనే చట్ట ప్రకారం ఆంజనేయులును అరెస్ట్ చేశారని, ఇందులో ఎలాంటి కక్ష సాధింపు లేదని ఆమె స్పష్టం చేశారు.గతంలో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, తమ ప్రభుత్వంలో ఏ అధికారికి అలాంటి పరిస్థితి రాలేదని మంత్రి అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము ఎన్నో కేసులు, ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కానీ ఏ అధికారిపైనా కక్ష సాధించలేదని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అధికారులు ఎందుకు చట్టం ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుందో ఆ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. తప్పులు చేయించి, ఇప్పుడు అధికారులు ఇబ్బందుల్లో ఉంటే కనీసం పక్కన నిలబడకుండా వారి వ్యక్తిత్వం గురించి మాట్లాడటం సరికాదని విమర్శించారు.వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మంత్రి అనిత అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం ఐదేళ్లపాటు కొనసాగిందని, అచ్చెన్నాయుడు నుంచి పట్టాభి వరకు ఎందరో టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించారని, చివరికి డీజీపీ కార్యాలయం పక్కనే ఉన్న టీడీపీ కార్యాలయంపై దాడి జరిగినా సమర్థించుకున్నారని ఆమె గుర్తు చేశారు. పాత్రికేయులు, సోషల్ మీడియా కార్యకర్తలు, అమరావతి మహిళలను కూడా సీఐడీ ద్వారా వేధించారని అనిత ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా, ఎక్కడైనా శవం కనిపిస్తే జగన్ రోడ్లపైకి వస్తున్నారని ఆమె విమర్శించారు. తమ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉందని, చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో బాధితుడి కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు పునర్విచారణకు ఆదేశాలు ఇచ్చామని, చట్టం తనపని తాను చేసుకుపోతుందని మంత్రి అనిత పేర్కొన్నారు. ఆధారాలు లభించిన తర్వాతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, విచారణకు అందరూ సహకరించాలని ఆమె కోరారు.

## కూటమి ప్రభుత్వం...

మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. “ఎన్నికల ముందు ఎన్నో హామీలిచ్చారు. మెగా డీఎస్సీపై తొలి సంతకం పెట్టిన చంద్రబాబు, ఇప్పటివరకు దాన్ని ఎందుకు అమలు చేయలేదు? ఆ సంతకం చిత్తు కాగితంతో సమానమా?” అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. హామీలు నెరవేర్చలేని నిస్సహాయతతోనే, ఎదురుదాడి చేసేందుకు, భయభ్రాంతులకు గురిచేసేందుకు వైసీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఇలాంటి వాటికి ఎవరూ భయపడరని స్పష్టం చేశారు.ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధితో ఉంటే, గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపిస్తున్న ఫైబర్ నెట్, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లపై విచారణ జరిపించాలని రోజా సవాల్ విసిరారు. అమరావతి టెండర్ల వ్యయాన్ని రూ.36 వేల కోట్ల నుంచి రూ.77 వేల కోట్లకు ఎందుకు పెంచారని నిలదీశారు. ఇది కేవలం దోపిడీకి సిద్ధమవ్వడమేనని, దీనిపై ప్రధాని మోదీ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు రాష్ట్రాన్ని ఏటీఎంలా వాడుకుంటున్నారని స్వయంగా ప్రధాని అన్న మాటలను ఆమె గుర్తు చేశారు. టీటీడీ గోశాలలో వందలాది ఆవులు, శ్రీకూర్మంలో తాబేళ్లు చనిపోయిన ఘటనలపై పవన్ కళ్యాణ్ మౌనం వహించడాన్ని రోజా తప్పుబట్టారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే పవన్, ఈ ఘటనలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేవలం చంద్రబాబుకు అనుకూలంగా మాట్లాడటమే పవన్ పని అని, ప్రజా సమస్యలను పట్టించుకోరని విమర్శించారు. వైసీపీ హయాంలో మద్యం దుకాణాలు తగ్గిస్తే, టీడీపీ ప్రభుత్వం ఇప్పుడు వాటిని పెంచుతూ లంచాలు దండుకోవాలని చూస్తోందని ఆరోపించారు. ఎంపీ మిథున్ రెడ్డిపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మద్యం పాలసీతో ముడిపెట్టి కేసులు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకుని, ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని రోజా హితవు పలికారు. అక్రమ కేసులతో వైసీపీ నేతల స్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఆమె హెచ్చరించారు.

## పార్లమెంటే సుప్రీం..

పేర్కొనలేదని ఆయన అన్నారు. అన్నింటికన్నా పార్లమెంటే సుప్రీం అని ఆయన తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా, ఇందిరా గాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ కాలాన్ని ప్రస్తావిస్తూ, ఆ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని ఆయన గుర్తు చేశారు.ఇటీవల కాలంలో కొన్ని బిల్లుల విషయంలో రాష్ట్రపతి ఆమోదానికి నిర్దిష్ట గడువు విధించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం వివాదానికి తెర తీసింది. అలాగే వక్ఫ్ చట్టానికి సంబంధించిన విచారణను తదుపరి ఆదేశాల వరకు వాయిదా వేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉపరాష్ట్రపతి తాజా వ్యాఖ్యలు చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సుప్రీంకోర్టు తీర్పులపై ఇటీవల కొందరు బీజేపీ నేతలు కూడా విమర్శలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానమే ఆదేశాలు ఇస్తే, ఇక పార్లమెంట్ మూసేసుకుంటామని కొందరు నేతలు ప్రశ్నించిన విషయం తెలిసిందే. అయితే, సుప్రీంకోర్టుపై బీజేపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. బీజేపీ నేతలు న్యాయవ్యవస్థను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.

# ఏపీ రాజ్యసభ నుంచి అన్నామలై..?



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ లో విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన ఏపీ రాజ్యసభ సీటు ఎన్నిక ప్రక్రియ ప్రారంభమయింది. ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. నామినేషన్ల దాఖలుకు నెలాఖరు వరకు గడువు ఉంది. ఈ సీటు కూటమి గెల్చుకోవడం ఖాయం. ఎందుకంటే వైసీపీకి పోటీ చేసే బలం కూడా లేదు. అయితే ఈ సీటును కూటమిలో ఓ పార్టీ తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. విజయసాయిరెడ్డి బీజేపీ ప్రోద్భలంతోనే రాజీనామా చేశారన్న ప్రచారం ఉంది. అందుకే ఆ సీటును వారికే కేటాయిస్తారని అంటున్నారు. టీడీపీ, జనసేనల్లో ఈ సీటుపై చర్చ లేదు. బీజేపీలోనే అభ్యర్థి ఎవరు అన్న చర్చ జరుగుతోంది. ఇంతకు ముందు కిరణ్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపించినా ఇప్పుడు అన్నామలై పేరు ముందుకు వచ్చింది. తమిళనాడులో రాజ్యసభ సీటు గెలుచుకునేంత బలం బీజేపీకి లేదు. అన్నాడీఎంకేతో పొత్తు కోసం అన్నామలైను ఉన్న పళంగా తమిళనాడు బీజేపీ చీఫ్ పదవి నుంచి తప్పించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి అన్యాయం జరగదన్న సంకేతం పంపాలంటే.. ఇప్పుడు ఆయనకు పదవి ఇవ్వాలి. అందుకే అన్నామలై పేరును ప్రచారంలోకి తెచ్చారని భావిస్తున్నారు. ఏపీ నుంచి రాజ్యసభకు వెళ్తున్న వారిలో ఇతర రాష్ట్రాల వారే ఎక్కువగా ఉంటున్నారు. తెలంగాణ ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య ఏపీ నుంచి రాజ్యసభకు ఎంపికయ్యారు. గతంలో తమ పార్టీలో ఎవరూ లేనట్లుగా ఆర్ కృష్ణయ్యకు వైసీపీ రాజ్యసభ సీటు ఇచ్చింది. ఆయన తర్వాత వైసీపీకి రాజీనామా చేసి..బీజేపీలో చేరి మళ్లీ బీజేపీ నుంచి ఎన్నికయ్యారు. గుజరాత్ కు చెందిన పరిమళ్ నత్వానీ కూడా ఏపీ నుంచి రాజ్యసభకు ఎంపికయ్యారు. తెలంగాణకు చెందిన ప్రముఖ లాయర్ నిరంజన్ రెడ్డికి కూడా వైసీపీ రాజ్యసభ సభ్యత్వం ఇచ్చింది. ఇప్పుడు ఇతర రాష్ట్రం నుంచి కూటమి ప్రభుత్వం మరో నేతను రాజ్యసభకు పంపితే .. ఏపీకి సంబంధం లేని నాలుగో ఎంపీ.. ఏపీ నుంచి రాజ్యసభకు వెళ్లినట్లవుతుంది. ఏపీకి రాజ్యసభలో మొత్తం పదకొండు మంది సభ్యులు ఉన్నారు. వీరిలో నలుగురు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు అవుతారు. ఇలాంటి పరిస్థితి ఇతర రాష్ట్రాల్లో అయితే సెంటిమెంట్ గా భావిస్తారు. తమ రాష్ట్ర ప్రజలు ఓట్లు వేసి..ఎమ్మెల్యేలుగా గెలిపిస్తే ఇతర రాష్ట్రాల వారిని ఇక్కడి నుంచి రాజ్యసభకు పంపించడం ఏమిటన్న ప్రశ్న ఇతర రాష్ట్రాల వాళ్లు వేస్తారు. దాన్నో సెంటిమెంట్ గా భావిస్తారు. ఇలాంటి విమర్శలే ఇప్పుడు ఏపీ ప్రజల నుంచి ఇతర రాష్ట్రాల వారిని రాజ్యసభకు పంపితే వచ్చే అవకాశం ఉంది.

## చంద్రబాబు ఢిల్లీలో...

ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రిని కోరారు. అనంతరం, పోలవరం ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రావాల్సిందిగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అలాగే, రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించడంలో కీలకమైన బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయడంతో పాటు, అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గోదావరి వరద జలాలను పోలవరం ప్రాజెక్టు ద్వారా తరలించి, పెన్నా నదితో అనుసంధానించే బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం లభిస్తే రాయలసీమ నీటి కష్టాలు తీరతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఏపీ ప్రభుత్వం ఆశిస్తోంది.

## మద్యం కుంభకోణం దొంగలను...

తాజాగా ఈ స్కామ్‌పై ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో తన పాత్ర విజిల్ బ్లోయర్‌లాంటిదని ట్వీట్ చేశారు. ఇందులో నుంచి తప్పించుకునేందుకే దొరికిన దొంగలు, దొరకని దొంగలు తన పేరును లాగుతున్నారని ఆరోపించారు. మద్యం కుంభకోణం దొంగలను బయటకు రప్పించేందుకు తాను పూర్తిగా సహకరిస్తానని మాజీ ఎంపీ తెలిపారు. “ఏపీ మద్యం కుంభకోణంలో నా పాత్ర విజిల్ బ్లోయర్. తప్పించుకునేందుకు దొరికిన దొంగలు, దొరకని దొంగలు నా పేరును లాగుతున్నారు. ఏ రూపాయీ నేను ముట్టలేదు. లిక్కర్ దొంగల బట్టలు సగమే విప్పారు. వారి మిగతా బట్టలు విప్పేందుకు నేను పూర్తిగా సహకరిస్తాను” అంటూ విజయసాయిరెడ్డి ఎక్స్ లో పోస్ట్ చేశారు. కాగా, లిక్కర్ స్కామ్‌లో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి అరెస్ట్ తర్వాత సాయిరెడ్డి ఈ ట్వీట్ చేయడం ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, వైసీపీ హయాంలో జరిగిన ఈ లిక్కర్ స్కామ్‌లో కర్త, కర్మ, క్రియ అంతా కూడా కసిరెడ్డే అని విజయసాయిరెడ్డి ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే.

## జగన్ చూసి రమ్మంటే ఇతడు...

ప్రభుత్వంలో పీఎస్సార్ ఆంజనేయులు ఇంటెలిజెన్స్ చీఫ్‌గా అనేక అనైతిక కార్యక్రమాలకు పాల్పడ్డారని రఘురామ ఆరోపించారు. “జగన్ చూసి రమ్మంటే కాల్చి వచ్చిన వ్యక్తి ఇతడు” అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. నటి జెత్వానీ కేసుతో పాటు, తనపై జరిగిన దాడి కేసులో కూడా పీఎస్సార్ ఆంజనేయులు కీలక పాత్ర పోషించారని రఘురామ ఆరోపించారు.తనపై దాడి జరిగిన కేసులో పీఎస్సార్ ఆంజనేయులు ఏ2 (రెండో నిందితుడు)గా ఉన్నారని రఘురామ గుర్తుచేశారు. ఆయన అరెస్టుతో చాలా మంది తనకు ఫోన్ చేసి, తన కేసు పురోగతి గురించి అడుగుతున్నారని తెలిపారు. ఇదే కేసులో మరో ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ ప్రమేయం కూడా ఉందని, వీరిద్దరూ కలిసి తనపై దాడికి వ్యూహరచన చేశారని రఘురామ ఆరోపించారు.పీఎస్సార్ ఆంజనేయులును అరెస్టు చేసిన తరహాలోనే, తన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పీవీ సునీల్ కుమార్‌ను కూడా అరెస్టు చేస్తారా అని రఘురామ ప్రశ్నించారు. ఇప్పటివరకు సునీల్ కుమార్‌ను కనీసం విచారణకు కూడా పిలవలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. తన కేసులో విచారణ చాలా నెమ్మదిగా (రోడ్డు రోలర్ వేగంతో) సాగుతోందని, విచారణ ఒకసారి వేగం పుంజుకుంటే ఆగదని తాను నమ్ముతున్నట్లు చెప్పారు. తనపై సుమోటో కేసు నమోదు చేసిన సునీల్ నాయక్ అనే వ్యక్తి బీహార్ నుంచి రావడానికి నిరాకరిస్తున్నాడని రఘురామ తెలిపారు. అలాగే, తన కేసులో వైద్య నివేదికలు తారుమారు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ ను ఇప్పటికే విచారిస్తున్నారని ఆయన వెల్లడించారు. పీఎస్సార్ ఆంజనేయులు అరెస్టుతో తన కేసు విచారణ కూడా వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు చేతిలోకి...



విమర్శలు చేస్తున్న విజయసాయిరెడ్డి వంటి వారిని చూసి భయపడేది లేదని, ఆయన చంద్రబాబు చేతిలోకి వెళ్లారని దుయ్యబట్టారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నిజాయతీగా పనిచేసిన ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును అన్యాయంగా అరెస్ట్ చేశారని అంబటి మండిపడ్డారు. డీజీపీ స్థాయికి వెళ్లాల్సిన అధికారిని ఇలా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. చంద్రబాబును గతంలో అరెస్ట్ చేశారన్న కక్షతోనే ఇప్పుడు పీఎస్ఆర్‌ను అరెస్ట్ చేశారని ఆయన ఆరోపించారు. అదే విధంగా, రాజ్ కసిరెడ్డిని కేవలం కక్ష సాధింపుతోనే అరెస్ట్ చేశారని అన్నారు. సినీ నటి జత్వాని అరెస్టు చట్ట ప్రకారమే జరిగిందని, ఆమె ఒక బ్లాక్ మెయిలర్ అని, ఈ విషయం ముంబైలో అందరికీ తెలుసని చెప్పారు. ఈ అరెస్టుల వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని అంబటి రాంబాబు ఆరోపించారు. లోకేశ్ సృష్టించిన ‘ఉర్స్’ అనే సంస్థకు రూ. 3 వేల కోట్ల విలువైన ఆస్తులను బదలాయించారని, ఈ విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకే పీఎస్ఆర్, కసిరెడ్డిలను అరెస్ట్ చేసి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పరిపాలన సాగుతోందని, శాశ్వతంగా మీరే అధికారంలో ఉంటారని భావిస్తున్నారా? అని అంబటి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పోలీసుల విషయంలో న్యాయస్థానాలు మొట్టికాయలు వేస్తున్నా ప్రభుత్వానికి సిగ్గులేదని, ఇలాంటి దృష్టి మళ్లించే రాజకీయాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. గోరంట్ల మాధవ్ వ్యవహారంలో 11 మంది పోలీసు అధికారులను సస్పెండ్ చేయడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారులను సస్పెండ్ చేయాల్సిన అవసరం లేదని, దీనికి బాధ్యత వహిస్తూ హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో హోంమంత్రి, ఇతర అధికారులు లోకేశ్ కనుసన్నల్లో పనిచేస్తున్నారని అంబటి ఆరోపించారు. ఈ అక్రమ అరెస్టులకు చంద్రబాబు ప్రభుత్వం కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆ మూల్యం దేవుడు, ప్రజలు ఏ విధంగా నిర్ణయిస్తారో త్వరలోనే చూస్తారని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే .....
# నాణ్యమైన విద్య బోధన



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 22: ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నామని హెచ్ఎం భాను మతి అన్నారు.పులిచెర్ల మండలం కల్లూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం, ఉపాధ్యాయ బృందంతో దిగువ వీధి ,దాసరి గూడెం, ఊకాల బావి వీది పరిసర ప్రాంతాల్లో బడిబాట నిర్వహించా మని అన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నామని అన్నారు. కావున విద్యా ర్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని అన్నారు. బడిబాట కార్యక్రమంలో 15 మంది విద్యార్థులు పాఠశాలలో అడ్మిషన్లు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనందయ్య,కృష్ణవేణి, దీప,భారతి,అంగన్వాడీ కార్యకర్త ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళు మూసి తెరిచే...
# లోపల బండి మాయం




గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 22: చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం బీడీ కాలనీకి చెందిన ముబారక్ కుమారుడు ఫైజల్ ఉదయం 9 గంటల సమయంలో పనిగా గంగవరం ఫ్లై ఓవర్ వద్దకు వచ్చాడు అతనికి అర్జెంటుగా ఫోను రావడంతో అతను నడుపుతున్న ద్విచక్ర వాహనం ఏపీ39 %R w% 5540 స్ప్లెండర్ పక్కకు ఆపి ఫోన్ మాట్లాడేందు కు పక్కకు పోయాడు. అతను ఫోను మాట్లాడి తిరిగి వచ్చి చూసేపాటికి అతని బండి కనిపించలేదు కంగారు పడిన అత ను చుట్టుపక్కలంతా విచారించిన తర్వాత వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు పోలీసుల దర్యాప్తులో వివరాలు తెలియా ల్సి ఉంది.ఈ నెంబర్ గల వాహనం ఎక్కడ కనిపించినా దయచేసి ఈ నెంబర్కు తెలియ జేయవలసిందిగా కోరారు. 9381446689

# పరుల సేవే పరమార్థం
## డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 22: శ్రీకాళహస్తి పరుల సేవే తన పరమార్థమని ప్రముఖ సంఘ సేవకులు,శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వ రబాబు చెప్పారు.శ్రీకాళహస్తి మండలంలో ని నారాయ ణపురం,జింగిలిపాలెం, మద్ది లేడు, జంగాలపల్లి,ఎర్రగుడిపాడు ఏర్పేడు మండలంలోని కాట్రకాయలగుంట,పాగాలి ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం 216 మంది విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరులకు సేవ చేయడంలో తనకు ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. అందుకోసమే తాను ఈ సేవా కార్యక్రమా లు చేస్తున్నానని కోటేశ్వరబాబు చెప్పారు. విద్యార్థుల ఎండ నుంచి ఉపశమనం కల్పించాలనే ఉద్దేశ్యంతో మొదటి విడత లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 2వేల మందికి పైగా విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యా కెట్లు, గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశానన్నారు. ప్రస్తుతం రెండవ విడతలో విద్యార్థులకు మళ్లీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. భవి ష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొన సాగిస్తామన్నారు.విద్యార్థులు బాగాచదువు కుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ....
# నవధాన్యాల సాగు లాభదాయకం

కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 22: ప్రకృతి వ్యవసాయం తోనే నవధాన్యాల సాగర్ లాభాదాయకమని మాస్టర్ ట్రైనర్ రమేష్ అన్నారు. పులిచెర్ల మండలం బోడి రెడ్డి గారి పల్లె పంచాయతీ ఆవుల పెద్ది రెడ్డి గారి పల్లి లో మంగళవారం నవధా న్యాల సాగు పై డ్వాక్రా సంఘాల సభ్యుల కు అవగాహన కార్యక్రమంలో నిర్వహించా రు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ రమేష్ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూమి సారవంతమైన పంటలు పండుతాయని అన్నారు. సంఘ సభ్యులతో పురవీధులలో ప్రకృతి వ్యవసాయంపై ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది ముని చంద్ర,రామచంద్ర, సుమిత్ర,రెడ్డి వాణి,సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ఇంటి నివాసస్థల ధ్రువపత్రాల ....
# మంజూరు కొరకు క్షేత్రస్థాయి పరిశీలన : ఎంపీడీవో





శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 22: కుప్పంనియోజకవర్గం శాంతీపురంమండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ మరియు తహసిల్ శివయ్య పంచాయతీ కార్యద ర్శులు,వీఆర్వోలు,డిజిటల్ అసిస్టెంట్స్, సర్వేయర్లు,మరియు ఇంజనీరింగ్ సహా యకులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పీఎం ఏవై 2.0 పథకం ద్వారా 2243మంది పక్కాగృహం అవసరమని సర్వే ద్వారా ఖరారు చేశారు.1998 మంది కి సొంత స్థలాల ఉన్నందున వారికి ఇంటి నివాసస్థల ధ్రువపత్రాలు మంజూరు చేయవలసి ఉనం దున ప్రత్యేక డ్రైవ్ ద్వారా నేటి నుంచి ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు విఆర్ఓ లు,డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయ ర్లు, మరియు ఇంజనీరింగ్ సహాయకులు లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరించి అర్హత కలిగిన వారికి నివాస స్థల ధ్రువపత్రాలు మంజూరుచేయా ల్సిందిగా తెలిపారు.అనంతరం రాళ్ళబుదు గురు ఎస్సై నరేష్ మాట్లాడుతూ గ్రామాల్లో నిరుపయోగం గా ఉంటున్నటువంటి భవ నాలు అదేవిధంగా ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా గా మారెందుకు అవకాశం ఉందన్న వాటిపై దృష్టి పెట్టి వివరాలను ఇవ్వాలని గ్రామంలో రెండు ముఖ్యమైన ప్రాంతాలు మరియు సచివా లయం దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవా ల్సిందిగా క్షేత్రస్థాయి సిబ్బందిని ఆయనకోరారు.

# ప్రపంచ ధరిత్రి దినోత్సవం వరల్డ్ ఎర్త్ డే
## విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు అవగాహన కార్యక్రమం





శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 22: శ్రీకాళహస్తి ఎర్రమరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథ మిక పాఠశాలలో విద్యార్థులకు ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన, వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహిం చారు.సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ధరి త్రి దినోత్సవం పై అవగాహన కలిగించారు. పట్టణాలే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా పర్యావరణంపై ప్రభావం చూపుతు న్నదని రోజురోజుకు భూమి వేడెక్కి ఉష్ణో గ్రతలు పెరిగి వర్షాభావం ఏర్పడుచున్నదని తెలిపారు.కనుక విద్యార్థులు పర్యావరణం పై అవగాహన కలిగి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా వదిలివేయాలని నిర్మూలించాలని కోరారు విద్యార్థులకు బాలల సంఘాలకు డ్రాయింగ్ పోటీలు పర్యావరణం పై అవగా హన కొరకు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు పర్యావరణం సంబంధించి పుస్తకాలు ప్రధానోపాధ్యాయురాలు పూజి త అందించారు మొక్కలు విరివిగా నాటు దామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సిఆర్పి ధన శేఖర్,వాలంటీర్ తులసి రామ్, బాలల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ నాయకుడు చేసే పనులన్నీ అక్రమాలే
## ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడు.. అతని స్వార్థం కోసమే పని చేస్తాడు...
## ఆ నాయకుడు ఎవరో కాదండోయ్ ఎస్ఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దాము



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 22: ఎస్ఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా పని చేస్తూ తెలుగుదేశం నాయకుడిగా అధికా రులను అటు గ్రామస్తులను నేను చెప్పిందే వేదం నాకు ఎవరైనా అడ్డు చెప్పినా వారి అంతు చూస్తా లేదంటే కేసు పెట్టిస్తాలేదంటే ఎక్కడ తిరగకుండా చేస్తా ఇది దాము సిద్ధాంతం.. వెంకటాపురం గ్రామంలో దళితవాడకు కనీసం గ్రామ వీధులు దుస్థి తిలో బురద మాయంగా ఉంటాయి అలాం టి వీధులకు సిమెంట్ రోడ్డు వేసిన గ్రామస్తు లు అభినందిస్తారు. అలాంటి పనులు అలాంటి మంచి పనులు ఇతనే చేయడు ఇతను చేసేదంతా అతని స్వార్థం కోసమే.. వెంకటాపురం పీల్లారి కుప్పం మార్గమధ్యం లో ఉన్న పెరుమాలక్క చెరువు కట్ట పైన జడ్పీ నిధులతో జల్లి తోలి దర్జాగా ప్రభు త్వం నిధులను కట్టపాలు చేస్తున్నాడు అక్కడ రోడ్డు వేయడం అడవికి మాత్రమే సౌకర్యం ప్రజలకు ఏమాత్రం సౌకర్యం శూన్యం ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే వర్క్ ఆర్డర్ పేరు మాత్రం వ్యవసాయ పొలాలకు ఓ ఇంటికి అని వర్క్ పేరు తప్పుగా సృష్టిం చి పెరుమాలక్క చెరువు కట్ట పైన ప్రజా ప్రభుత్వ ధనాన్ని కట్టపాలు చేస్తున్నాడు.. ఇది జీర్ణించుకోలేని వెంకటాపురం గ్రామస్తు లు పెరుమాలక్క చెరువు కట్టపైన రోడ్డు వేస్తే ఎవరికి ఉపయోగం లేదు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయండి లేకుంటే ఆ పనులు ఆపేయండి అంటూ ఎస్ఆర్ పురం ఎంపీడీవో కి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. అలాగే గత రెండు నెలల క్రితం నారా చంద్రబాబు నాయుడు గంగాధర్ నెల్లూరు పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి వచ్చినప్పుడు పేద యువకులకు ఆటో ఇవ్వడం జరిగింది అయితే ఇందులో ఎస్ ఆర్ పురం మండలంలో దాముకి అనుకూ లంగా ఉన్న ఓ యువకుడికి ఆటో ఇవ్వడం జరిగింది ఆ యువకుడికి గతంలోనే ఒక ఆటో ఉన్నది నిజమైన పేదలకు ఈ ఆటో ఇస్తే అతను తెలుగుదేశం పార్టీకి ఎమ్మెల్యే కు రుణపడి ఉంటారు ఇలా ఎస్ ఆర్ పు రం మండలంలో ఓ గ్రామానికి చెందిన ఓ టిడిపి నాయకుడు ఆ నాయకుడికి అను కూలంగా ఉన్న యువకుడికి ఆటో ఇచ్చా రు. అతనికి గతంలో ఒక ఆటో ఉన్నది ఉన్నవారికి ఆటోలు ఇవ్వడంతో మండలం లో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు చెప్పలేక అడగలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు కాస్త సంబంధిత ఎమ్మెల్యే దీనిపై దృష్టి సారించి పేదలకు చదువుకుని ఉద్యోగం లేని యువకులకు ఆ ఆటో ను వారికి ఇస్తే రెండు కుటుంబాలకు జీవనో పాధి కల్పించినట్లు అవుతుంది వారు తెలుగుదేశం పార్టీకి ఎమ్మెల్యేకి రుణపడి ఉంటారని మండలంలో చర్చ జరుగుతున్నది.


# రక్తహీనత రహిత సమాజమే ప్రథమ లక్ష్యం





కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 22: రక్తహీనత రహిత సమాజమే ప్రథమ లక్ష్య మని సిడిపిఓ మల్లీశ్వరి అన్నారు. పులి చెర్ల ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళ వారం సిడిపిఓ మల్లీశ్వరి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యాధి కారిణి షమామ రహమాన్ రక్తహీనత నివారణ కోసం తీసుకోవలసిన పోషకా హారం సంపూర్ణ ఆరోగ్య కోసం బాలింతలు, గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సమగ్రంగా వివరించారు. అనంత రం పోషకాహారం గురించి దృశ్యరూపం రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో రాజశేఖర్ బాబు.. సూపర్వైజర్లు విజయలక్ష్మి, రమాదేవి,శిరీష,చైల్డ్ హెల్ప్ లైన్ సహాయకులు, నాగమణి,ఉషా, ఉమాదేవి,అంగన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి కి....
# శ్రావణ నక్షత్ర పూజలు



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 22: పులిచెర్ల మండలం దేవళం పేట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శ్రవణా నక్షత్రం మంగళవారం స్వామివారికి కల్యాణోత్సవం నిర్వహించారు. ఆలయంలో ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణోత్సవాన్ని జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు .ఉభయ దారులు బెంగళూరుకు చెందిన ఆదినారాయణ పూజా కార్యక్రమాలో పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో....
# అంటువ్యాధులు నివారించవచ్చు




కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 22 గ్రామాల్లో పరిసరాల పరిశు భ్రతతోనే అంటు వ్యాధులు నివారించవచ్చని ఎంపీడీవో రాజశేఖర్ బాబు అన్నారు. పులిచెర్ల మండలం గడ్డం వారి పల్లి, నన్నూరి వారి పల్లి.. మంగళంపేట పంచాయతీ పరిధిలో మంగళవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామస్తులు గ్రామాలలో రోడ్డు కు ఇరువైపులా పేడ దిబ్బలు వేయరాదని. అలా వేస్తే అంటువ్యాధులకు ఆస్కారం ఉంటుందని అన్నారు.గ్రామస్తుల సహకారంతోనే పరిసరాల పరిశు భ్రత సాధ్యమవుతుందని అన్నారు.అనంతరం రోడ్డుకు ఇరువైపులా ఉన్న పేడ దిబ్బలను తొలగించారు పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మధు,వాసుదేవ రెడ్డి, కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, నాగరాజు, శివ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలకు పౌష్టికాహారం...
## అందించాలి..
# సూపర్వైజర్ భారతి



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 22: స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా,మంగళ వారం రోజు సి.కె.పురం అంగన్వాడీ కేంద్రం లో పోషకా హార పదార్థాల ప్రదర్శన నిర్వ హించి, బరువు తక్కువ పిల్లలకు అందిం చాల్సిన ఆహారం గురించి అవగాహన కల్పించడం జరిగింది. గర్భవతులు, బాలింతలు,రెండు సంవత్సరాల లోపు పిల్లలకు తీసుకోవాల్సిన వెయ్యి రోజుల సంరక్షణ గురించి సూపర్వైజర్ వివరిం చడం జరిగింది.అదేవిధంగా స్థానికంగా మరియు తక్కువ ధరలో దొరికే వివిధ రకాల ఆకుకూరలు,కూరగాయలు, చిరు ధాన్యాలు ఎక్కువగా ఉపయోగించి సరైన పోషణ గల ఆహారం తీసుకోవాలని సూపర్వైజర్ భారతి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక లబ్ధిదారులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంగన్వాడి కార్యకర్తలు ,పుష్ప,దేశమ్మ,శ్రీదేవి,మీనా పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ



గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 22: కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని గుత్తర్లపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం జరిగింది ఏప్రిల్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఆక్టివిటీస్ చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం రోజు గుత్తర్లపల్లి అంగన్వాడి సెంటర్ లో 1000 రోజుల సంరక్షణ,పోషణ ట్రాకర్ గురించి అక్కడికి వచ్చిన లబ్ధిదారులందరికీ తెలియజేయడమైనది ఇందులో సూపర్వైజర్ జయంతి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుప్పం డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు....
# ప్రాంగణ ఉద్యోగాల ఎంపిక




కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 22: కుప్పం డిగ్రీ కళాశాలలో బెంగళూరుకు చెందిన ఆల్ ది.జి టెక్ సంస్థ వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు.ఈ ఎంపికల్లో బి.కాం,2బి.బి.ఎ,బిఎస్సీ విభాగాలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నా రు.ఈ ఎంపిక ల్లో గ్రూప్ డిస్కషన్, వ్యక్తిత్వ పరిక్ష, హెచార్ రౌండ్ అనే మూడు విడత ల్లో విద్యార్థులు ఎంపిక జరిగింది.ఈఅన్ని ప్రక్రియలో విజయం సాధించి తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ది.సుధారాణి,ప్లేస్ మెంట్ ఆఫీ సర్ యం.పార్థిబన్,సంస్థ ప్రతినిధి బాబా ఫక్రుద్దీన్ తెలిపారు.ఎంపి కైన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల చైర్ పర్సన్ శాంత నాగరాజ్, వైస్ చైర్మెన్ సాగరాజ్,అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## ఏపీకి మరో కేంద్రమంత్రి పదవి..

విజయవాడ : అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకు ప్రధాని మోదీ మే 2న శంకుస్థాపన చేయనున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ కానున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జల వనరుల శాఖ మంత్రి, న్యాయశాఖ మంత్రులతో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు, ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు.ఏపీలో రాజకీయంఆసక్తిగా మారుతోంది. కూటమి పార్టీల మధ్య చక్కటి సమన్వయం కొనసాగుతోంది. మూడు పార్టీలు కలిసి నడుస్తూనే.. ఎవరికి వారిగా బలపడాలని చూస్తున్నాయి. మరోవైపు బిజెపి ఏపీ నుంచి జాతీయస్థాయిలో రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోంది. త్వరలో ఏపీ బీజేపీకి కొత్త అధ్యక్షుడిని నియమించనుంది. ఇంతలో ఏపీకి మరో కేంద్రమంత్రి పదవి ఇవ్వాలని భావిస్తోంది. అయితే అది ఆ రెండు పార్టీలకు కాకుండా.. తమ పార్టీ ఎంపీకి ఇచ్చేందుకు పావులు కదుపుతోంది. ఇటువంటి తరుణంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ కానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం సీఎం చంద్రబాబు యూరప్ పర్యటనలో ఉన్నారు. తిరుగు ప్రయాణంలో భాగంగా ఆయన ఢిల్లీ చేరుకొనున్నారు.రాజధాని పునర్నిర్మాణ పనులకు ప్రధాని మోదీ మే 2న శంకుస్థాపన చేయనున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ కానున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జల వనరుల శాఖ మంత్రి, న్యాయశాఖ మంత్రులతో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు, ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అయితే హోం మంత్రి అమిత్ షా తో భేటీ మాత్రం రాజకీయ అంశాల కోసమేనని చర్చ నడుస్తోంది. కేంద్ర మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు జరుగుతున్న సమయంలో.. దాని గురించి చర్చించేందుకే చంద్రబాబుతో అమిత్ షా భేటీ అవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన రాజ్యసభ సీటు భర్తీకి.. ఎన్నిక జరగనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సీటు బిజెపి పట్టుబడుతున్నట్లు సమాచారం. అయితే ఈ రాజ్యసభ సీటును దక్కించుకొని.. కేంద్ర మంత్రివర్గంలో ఏపీకి ప్రాతినిధ్యం కల్పిస్తారని ప్రచారం సాగుతోంది.అయితే ఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ పదవికి విపరీతమైన పోటీ ఉంది. కానీ అనూహ్యంగా తమిళనాడు బీజేపీ నేత అన్నామలైకు అవకాశం ఇస్తారని బిజెపి వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. అన్నామలైను ఏపీ నుంచి రాజ్యసభకు నామినేట్ చేసి కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తారని తెలుస్తోంది. ఇప్పుడు చంద్రబాబు పర్యటన వేళ ఏపీ నుంచి రాజ్యసభ అభ్యర్థితో పాటుగా కేంద్రమంత్రిగా అవకాశం ఎవరికీ ఇవ్వాలనే అంశం పైన చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన నేపథ్యంలో రకరకాల చర్చ నడుస్తోంది. అయితే త్వరలో ప్రధాని ఏపీ పర్యటన దృష్ట్యా.. సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో చర్చిస్తారని తెలుస్తోంది.ఇప్పటికే ఏపీ నుంచి కేంద్ర మంత్రివర్గంలోముగ్గురికి చోటు దక్కింది. తెలుగుదేశం పార్టీ నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. బిజెపి నుంచి భూపతి రాజు శ్రీనివాస వర్మ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జనసేన నుంచి ఎవరికి చోటు దక్కలేదు. ఇటువంటి పరిస్థితుల్లో జనసేనకు ఒక మంత్రి పదవి ఇస్తారని ఇప్పటివరకు ప్రచారం నడిచింది. అయితే తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలను బిజెపి ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ఇప్పటికే అన్నాడీఎంకేతో పొత్తు ప్రకటన వచ్చింది. ఈ తరుణంలో అన్నామలైకు కేంద్ర మంత్రివర్గంలో చోటు ఇచ్చి.. రాజకీయంగా మరింత ప్రోత్సాహం అందించే అవకాశం ఉంది. మరి ఇంకా ఏం జరుగుతుందో? ఎలాంటి నిర్ణయాలు వస్తాయో? చూడాలి మరి.

## పెద్దమండెం కలిచెర్లలో...
## రేషన్ బియ్యం సీజ్

అన్నమయ్య : రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న నిందితున్ని అరెస్టు చేసి, బియ్యం సీజ్ చేసినట్లు పెద్దమండ్యం ఎస్సై పివి రమణ తెలిపారు. రాయచోటి మాసా పేటకు చెందిన పీరు సాహెబ్ కుమారుడు కామనూరు చాన్ బాషా(34) పెద్దమండెం మండలంలోని కలిచర్ల చెరువు కట్టపై 407 కిలోల రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు పక్క సమాచారం అందిందన్నారు. ఈ మేరకు వెంటనే సిబ్బందితో వెళ్లి ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యం సీజ్ చేసి, నిందితుడు చాన్ భాషను అరెస్టు చేశామన్నారు

### ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ....
# ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 22: అన్నమయ్య జిల్లా పీలేరు ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేడుకలు ఆద్యంతం ఉత్సాహ భరితంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వి.జి. నట రాజన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నట రాజన్ మాట్లాడుతూ,"మన పుడమి తల్లి ని రక్షించడం మన ప్రతి ఒక్కరి బాధ్యత. పర్యావరణ పరిరక్షణ మన భవిష్యత్తుకు మూలాధారం. ప్రకృతితో మానవ సంబంధాన్ని కాపాడుకోవడం అత్యవసరం.మొక్కలు నాటి,వృక్ష సంపదను పెంపొందించడ మే మన బాధ్యత" అని తెలిపారు.అలాగే, ప్లాస్టిక్ వ్యర్థాల వాడకాన్ని పూర్తిగా నిషేధిం చాలి, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సక్రమంగా నిర్వర్తించాలి. ప్రకృతికి హానికరమైన నల్ల మందులతో తయారయ్యే వస్తువుల విని యోగాన్ని తగ్గించాలని సూచించారు. పర్యావరణాన్ని సమతుల్యంగా ఉంచే దిశగా విద్యార్థులు,ఉపాధ్యాయులు,




సామాజిక సంస్థలు కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఈ వేడుకలో భాగంగా పాఠశాల విద్యార్థులు పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా 'పచ్చదనమే పరిరక్షణకు మార్గం', 'ప్లాస్టిక్ నిషేధించండి %-% ప్రకృతిని కాపాడం డి' వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన పెంపొందించారు. ప్రజలకు పర్యావరణ పరిరక్షణ గురించి, ధరిత్రి దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో ఎన్.జి.సి. కోఆర్డినేటర్ మురళి, ఉపాధ్యాయులు గౌస్,జనార్ధన్ రెడ్డి,ఎర్రయ్య, రమణారెడ్డి,శశిదేవి,నాగవేణి,షరీఫున్నిషా పాల్గొన్నారు.స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ జి.శ్రీరాములు,పెద్ద ఎత్తున విద్యా ర్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి .....
# సూచన భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ
### దాతృత్వం చాటుకున్న డాక్టర్ కోటేశ్వరబాబు

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 22: శ్రీకాళహస్తి అసలే వేసవి కాలం ఆపై ఉక్కపోతతో భక్తుల ఇబ్బందులు. వారికి ఉపశమనం కలిగించేలా సంఘ సేవలకు డాక్టర్ వై.కోటేశ్వరబాబు మరోసారి తన దాతృత్వం చాటుకున్నారు. వేసవి కాలంలో భక్తులు ఇబ్బందులు పడుతుండటంతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో సంఘసేవకులు వై.కోటేశ్వరబాబు మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయం 3, 4వ గేట్ల వద్ద భక్తులకు ఓఆర్ఎస్‌ప్యాకెట్లను పంపిణీ చేశారు. దీంతో వారు ఉపశమనం పొందారు. దీంతో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 364 ఓఆర్ఎస్ ప్యాకెట్లను కోటేశ్వరబాబు పంపిణీ చేశారు. కోటేశ్వరబాబు దశాబ్దాల కాలంగా పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వర బాబు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముక్కంటి ఆలయంలో భక్తుల సౌకర్యం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి భక్తుల నుండి ప్రశంసలు అందుకున్నారని అందులో భాగంగా ఆయన



సూచన మేరకు నేడు వేసవి ఉపశమనం నుండి భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయడం జరిగిందని తెలిపారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్దే చంద్రన్న ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

బుచ్చినాయుడు కండ్రిగ,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 22: వెస్ట్ వరత్తూరులో త్రిపుర గవర్నర్ ఇంద్ర సేనా రెడ్డికి ఎమ్మెల్యే ఘన స్వాగతం.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్దే ధ్యేయంగా నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు.మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుచ్చినాయుడు కండ్రిగ మండలం కారణి మిట్టకు చేరుకొని సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లా డుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు, పశువుల షెడ్లు, పశువులకు త్రాగునీటి తొట్టెలు నిర్మాణం ఉవ్వెత్తున జరుగుతున్నాయన్నారు. వీటితో పాటు ప్రస్తుతం స్మశానాల అభి వృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిం దని, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తన గ్రామాల్లోని స్మశానాల అభివృద్ధికి ఎంపీడీఓ,ఉపాధి హామీ పథకం అధికారుల ద్వారా ప్రతిపాదనలు పంపితే వెంటనే ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంద



న్నారు.ఈ అవకాశాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.త్రిపుర గవర్నర్ దంపతులకు ఎమ్మెల్యే ఘనస్వాగతం.బుచ్చినాయుడు కండ్రిగ మండలం వెస్ట్ వరత్తూరుకు విచ్చేసిన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి దంపతులకు ఎమ్మెల్యేకోనేటి ఆదిమూలం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి కి ఎమ్మెల్యే ఆదిమూలం పుష్పగుచ్ఛం అందిం చి, శాలువ కప్పి, గజ మాలతో ఘనంగా సత్కరించారు.త్రిపుర గవర్నర్ ఇంద్ర సేనా రెడ్డి,మన తెలుగు వారు కావడం,తెలంగా ణ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడం సంతో షంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీమనేతలను...
## కట్టడి చేయడం ఎలా..?

అనంతపురం : రాయలసీమ నేతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంట్రోల్ చేయాల్సి ఉంది. రాయలసీమలో గత ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించింది. వైసీపీ అధినేత జగన్ కు పట్టున్న ప్రాంతమైన రాయలసీమలోనే ఆయనను దెబ్బకొట్టగలిగామన్న సంతృప్తి కూటమి పార్టీల అగ్రనేతల్లో ఎక్కువ సమయం మిగిలేట్లు కనిపించడం లేదు. రాయలసీమలో వచ్చే ఎన్నికల్లోనూ మంచి మెజారిటీ సాధించాలన్నా, జగన్ ను కట్టడి చేయాలన్నా చంద్రబాబు నాయుడు అక్కడి నేతలను కొందరిని కంట్రోల్ లో చేయాల్సి ఉంటుంది. లేకపోతే పెద్దయెత్తున పార్టీ డ్యామేజీ అయ్యే అవకాశాలున్నాయి. రాయలసీమలో నేతలు తమ అడ్డాగా భావించి గిరిగీసుకుని మరీ తమ ప్రపంచంలోకి ఎవరూ రాకూడదని ఆంక్షలు విధిస్తున్నారు... నిన్నగాక మొన్న బీజేపీకి చెందిన జమ్మలమడుగుకు చెందిన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అనుచరులు అల్ట్రాటెక్ కంపెనీ నుంచి లారీలను వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ కంపెనీలో ఏ కాంట్రాక్టు పనైనా తమకే అప్పగించాలన్న షరతును ఆది పెట్టారు. లారీలను అడ్డుకోవడంతో కంపెనీ ప్రొడక్షన్ పై ప్రభావం పడింది. దీంతో జిల్లా కలెక్టర్ సీరియస్ అయి ఆదినారాయణరెడ్డి అనుచరులు పదకొండు మంది పై కేసులు నమోదు చేయించారు. గతంలోనూ ఫ్లై యాష్ వివాదంలో ఆదినారాయణరెడ్డి, తాడిపత్రిమున్సిపల్ ఛైర్మన్ జేసీప్రభాకర్ రెడ్డిల మధ్య వివాదం ముదిరింది. ఇద్దరూ తమకే కావాలంటూ పట్టుబట్టడం చంద్రబాబుకు తలనొప్పిగా మారింది. ఈ వివాదం కూడా పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ఉంది.ఆరు లక్షల ఓటు బ్యాంకుకు? తిప్పనివ్వనంటూ... తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డి మరొక అడుగు ముందుకు వేసి ప్రయివేటు బస్సుల యజమానులకు వార్నింగ్ ఇచ్చారు.. హైదరాబాద్ లో జరిగిన ప్రయివేటు బస్సు ఓనర్ల సమావేశానికి తనను పిలవకపోవడంపై జేసీ ప్రభాకర్ రెడ్డి గుర్రుగా ఉన్నారు. తనను ఆహ్వానించకుండా బస్సు ఓనర్లు సమావేశం ఎలా నిర్వహిస్తారంటూ ప్రశ్నించారు. తాను కూడా ప్రయివేటు బస్సు ఓనరేనని గుర్తులేదా? అంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి నిలదీశారు. ప్రభుత్వానికి బస్సులు లీజు కు ఇస్తే అనంతపురంలో ఎలా నడుపుతారో చూస్తానంటూ బహిరంగంగా వార్నింగ్ ఇచ్చారు. తమ ఇలాకాలో లీజుకు ఇచ్చిన ప్రయివేటు బస్సులు తిరగడానికి లేదంటూ ఆంక్షలు విధించారు. తాను ఎప్పటి నుంచో ప్రయివేటు బస్సులను నడుపుతున్నానని, సమావేశానికి తనను పిలవకపోయినా పరవాలేదు కానీ, ఎవరెవరో తమకు ఇష్టం వచ్చినట్లు బస్సులు తిప్పుదామంటే ఊరుకునేది లేదని జేసీ ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. బస్సులు లీజుకు ఇస్తే తిరగనిస్తామని అనుకోవడం మంచి పద్ధతి కాదనంటూ జేసీ ఒక రకంగా ప్రయివేటు బస్సుల యాజమాన్యానికి హుకుం జారీ చేశారు. ఇలా తమ ఇలాకాలోకి వేరెవరిని రానివ్వకుండా తామే వ్యాపారాలు చేసుకుంటామంటూ నేతలు హెచ్చరిస్తుండటంతో పార్టీలకు తలనొప్పిగా మారింది. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని ఈ ఇద్దరిని కంట్రోల్ చేయాలని కోరుతున్నారు. లేకుంటే సీమలో ఈ ప్రభావం వచ్చే ఎన్నికల ఫలితాలపై పడుతుందని హెచ్చరిస్తున్నారు.

## లక్ష కోట్ల పనులకు...
## మోడీ శంకుస్థాపనలు

అమరావతి : ఏపీ రాజధాని అమరావతిలో ప్రధాని మోదీ లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేస్తారని ఏపీ క్యాబినెట్ సబ్ కమిటీ తెలిపింది. మే 2న ప్రధాని మోదీ అమరావతి పర్యటనపై క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ప్రధాని పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లతో పాటు జన సమీకరణ, ట్రాఫిక్ కంట్రోల్, ప్రజలకు కల్పించాల్సిన ఇతర ఏర్పాట్లపై మంత్రి వర్గ ఉప సంఘంలో చర్చించారు.ఇప్పటికే ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు వేర్వేరుగా బాధ్యతలు అప్పగించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ప్రధాని పాల్గొనే అన్ని కార్యక్రమాల గురించి చర్చించామన్నారు. ప్రధాని మోదీ అమరావతిలో లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేస్తారని, ఆ తర్వాత పనులు శరవేగంగా జరుగుతాయని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు."ప్రధాని మోదీ వచ్చే నెల 2న మధ్యాహ్నం 3 గంటలకు అమరావతికి వస్తారు. సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం ఉంటుంది. జన సమీకరణపై చర్చ జరిగింది. ట్రాఫిక్ కంట్రోల్ పై సీఆర్డీఏ, నేషనల్ హైవేస్ తో చర్చ జరిగింది. అధికారులకు వర్క్ ఎలాట్ మెంట్ జరిగింది. 5లక్షల మంది జనం వస్తారని అంచనా" అని మంత్రి నారాయణ తెలిపారు.కోసం రైతులు భూమి ఇచ్చారు. వారికి ధన్యవాదాలు తెలిపే వేదికగా మోదీ సభ ఉంటుంది. వివిధ నియోజకవర్గాల నుంచి నేతలు, క్యాడర్ సామాన్య జనం హాజరవుతారు" అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు."లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్ట్స్ కు ప్రధాని ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వ కీలక ప్రాజెక్ట్ లో అమరావతి ఒకటి. రేపటి ప్రధాని టూర్ లో అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలి. అన్ని ప్రాంతాల నుంచి ప్రతినిధులు వస్తారు" అని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ కు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పని చేయండి.

### బ్లాక్ స్పాట్స్ ఉన్న ప్రదేశాలకు దగ్గరలో ఉన్న ఆసుపత్రులు, అంబులెన్స్ సేవలు, అందుబాటులో గల డాక్టర్ల వివరాలతో కూడిన పూర్తి సమాచారాన్ని సిద్ధం చేయండి

### : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా లో రాత్రి వేళల్లో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి...

### జిల్లాలో జాతీయ రహదారుల్లో జరుగుతున్న ప్రమాదాల నివారణకు పోలీసు,నేషనల్ హైవే అధికారులు సమన్వయంగా చర్యలు చేపట్టండి :జిల్లా ఎస్ పి మణికంఠ చందోలు

చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 22: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సం బంధిత శాఖలు సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళ వారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం లో రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా లోరోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకో వడంలో భాగంగా ప్రధానంగా ప్రమాదం జరిగిన వెంటనే పోలీసు రెవెన్యూ శాఖల తో పాటు అత్యవసర వైద్య సేవలను అందించేందుకు అవసరమైన పూర్తి సమా చారం ను డి సి హెచ్ ఎస్, డి ఎం%ఽ% హెచ్ ఓ కలిసి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో బ్లాక్ స్పాట్స్ ఉన్న ప్రదేశా లకు దగ్గరలో అత్యవసర వైద్య సేవలు పొందడం లో భాగంగా సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్న డాక్టర్ల వివరాలు,వారి ఫోన్ నెంబర్లు,అందుబాటు లో ఉన్న బ్లడ్ గ్రూప్స్ వివరాలు,అంబులెన్స్ వివరాలు ఇలా వైద్య సేవలు అత్యవసరం గా అందించేందుకు అవసరమైన పూర్తి సమాచారాన్ని ప్రతి వారానికి ఒకసారి సిద్ధం చేయాలని ఆదేశించారు.తద్వారా ఈ వివరాలు పోలీసు, రెవెన్యూ అధికారుల వద్ద ఉన్నట్లయితే అనుకోకుండా ఎటు వంటి ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగా త్రులకు మెరుగైన వైద్య సేవలు అందించేం దుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని ఈ దిశగా పని చేయాలని ఆదేశించారు.బ్లాక్ స్పాట్స్ ఉన్న ప్రదేశాలలో సత్వరమే ప్రమా దాల నివారణకు చర్యలు తీసుకునేలా జాతీయ రహదారుల అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. జిల్లా లోని అన్ని మున్సిపాలిటీ లలో సమస్యాత్మక జంక్షన్స్, స్కూల్ జోన్లు, కాలేజీలు, హాస్పిటల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్లు లైటింగ్, రంబుల్ స్టిక్స్ ఏర్పా టు చేయాలని మున్సిపల్ కమిషనర్ల లను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో 25 బ్లాక్ స్పాట్స్ జాతీయ రహదారుల్లో కలవని ఇక్కడ ప్రమాదాలు నివారణ పై నేషనల్ హైవే చేపట్టవలసిన చర్యలపై ఇదివరకే తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందు కు సంబంధించిన పనుల పురోగతిని సమీ క్షించారు.. జిల్లాలో 2025 జనవరి నుండి మార్చి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలకు సంబంధించి 179 కేసులు నమోదు కాగా అందులో 86 మంది మరణించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో గల జాతీయ రహదారులైన-42,69,40,140,716,71,75,716 (%ూ%) ల ద్వారా 349.3 కిలోమీటర్లు, జాతీయ రహదారుల తో పాటు 347.9 కిలోమీటర్లు రాష్ట్ర రహదారులు కలవని జాతీయ రహదారులలో జరుగుతున్న ప్రమాదాల నివారణకు జాతీయ రహదారు ల అధికారులు స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్టిక్, సోలార్ లైటింగ్, సైన్ బోర్డులు ఏర్పాటు చేసేలా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో నుండి తిరుపతికి వెళ్లే వాహనదా రులకు ముందస్తుగానే సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని,జాతీయ రహదారుల వెంట క్రాసింగ్ రోడ్స్ కు ముందుగానే తిరుపతికి వెళ్లే మార్గాలను సూచించడం ద్వారా వాహనదారులకు సౌకర్య వంతంగా ఈ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలకు సంబం ధించి ఈ సమావేశంలో చర్చించారు. జాతీ య రహదారుల వెంట అక్రమంగా రోడ్డు దాటేందుకు(ఇల్లీగల్ క్రాసింగ్) ఏర్పాటు చేసిన రోడ్ల ను మూసి వేయాలన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో జాతీయ రహదారుల వెంట రాత్రి వేళల్లోప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు ప్రమాదా ల నివారణకు తీసుకుంటున్న చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. విద్యా ర్థులకు మరో రెండు రోజుల్లో వేసవి సెలవు లు రానున్నాయని, ద్విచక్ర వాహనాలలో స్నేహితులతో కలసి ప్రయాణించడం, అతి వేగం ప్రమాదకరం అనే విషయాన్ని తల్లి దండ్రులు గుర్తించి వారికి తగు జాగ్రత్తలను తెలపడంతో పాటు వారిని గమనిస్తుండాల న్నారు.ఈ సమావేశం లో ఆర్ టీ ఓ నిరం జన్ రెడ్డి,డి ఎం అండ్ హెచ్ ఓ డా. సుధా రాణి, డిపిఓ సుధాకర్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036